## కేటీఆర్ మోకాళ్ల యాత్ర చేసిన తెలంగాణ ప్రజలు విశ్వసించరు

**టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్త పాదయాత్ర చేస్తానన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ సెటైర్లు వేశారు.కేటీర్ జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ పంచాయతీ నుండి బయటపడేందుకే పాదయాత్ర అంటున్నారని విమర్శించారు.కేటీఆర్ ను ఇప్పుడు పాదయాత్ర చేయాలని అడిగింది ఎవరని నిలదీశారు.కేటీఆర్ పాదయాత్ర కాదు కదా మోకాళ్ల యాత్ర చేసినా తెలంగాణ ప్రజలు విశ్వసించరని ఎద్దేవా చేశారు. పాదయాత్ర ఎవరికోసం ఎందుకోసమో కేటీఆర్ తెలంగాణ ప్రజలకు చెప్పాలని వెంకట రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

## మృతురాలి భౌతిక దేహానికి నివాళులర్పించిన

### నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు భక్కీఅశోక్...



**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :** నెక్కొండ మండలం దీక్షకుంట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రావులపల్లి రాజు తల్లి రావులపల్లి వనజ అనారోగ్యంతో మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆమె పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట కోర్టు ఏజిపి బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, పులి నవీన్, రావులపల్లి సంగయ్య, రావులపల్లి రాజు,రఘుపతి, దీక్షకుంట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి,అసాంఘిక కార్యక్రమాలపై పోలీసులకు సమాచారం అందించాలి

### : వర్దన్నపేట ఎస్ఐ రాజు




**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:** :ప్రభుత్వ నిషేధిత గంజాయి,మత్తు పదార్థాలు విక్రయించిన,సాగు చేసిన, సేవించిన,రవాణా చేసిన వారితో పాటు ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగినా,జరుగుతున్న సరే ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం అందజేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడుతాయని వర్ధన్నపేట ఎస్ఐ రాజు తెలిపారు.

శనివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో వర్ధన్నపేట పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో గంజాయి,సైబర్ క్రైమ్స్,రోడ్డు భద్రత తదితర అంశాలపై ప్రజలకు తగు సూచనలు, సలహాలు చేశారు.ప్రజల దృష్టికి ఎలాంటి గంజాయి కి సంబంధించి గాని అసాంఘిక కార్యక్రమాల గురించి కానీ సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని ప్రజలను కోరారు.వర్ధన్నపేట పోలీసులు,అలా సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన

**రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా సహకారంతో నిర్వహణ**

**సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి,ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి.**







**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :** వరంగల్ జిల్లా, లక్నెపల్లి రూరల్ మహిళా సమఖ్య భావనంలో లో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, యువకులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి.సి యూనియన్ బ్యాంక్ కౌన్సిలర్ భాస్కర చారి మాట్లాడుతూ అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని,సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన,ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్స్డ్,టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి,ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ, యూ. ఎస్. ఎస్. డి,ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి - ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్.ఇ.ఎఫ్.టి, ఆర్.టి.జి.ఎస్, ఐ.ఎం.పి.ఎస్,బి.బి.పి.ఎస్, ఎన్.ఇ.టి.సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం లక్నెపల్లి ఇండియన్ ఓవర్సిస్ బ్యాంక్ అసిస్టెంట్ రామ్ సింగ్ మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని మరియు సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930, డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్, వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ ఎ. పి. ఎం. మహేందర్,సంస్థ ఫిల్డ్ కోఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ ఖాన్, గ్రామ కార్యదర్శి నాగేశ్వర రావు, కారోబార్ రాజు, మహిళా సంఘ ప్రతినిధులు రవళి, కవిత, సి. ఏ. శ్రీనివాస్ సంస్థ ఫీల్డ్ ఆఫిసార్ - సౌజన్య, కీర్తన కళాకారులు సాంబరాజు, రాజేందర్, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, యువకులు,రైతులు వ్యాపారులు బ్యాంక్ ఖాతా దారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థిని భూక్య సేవికకు అండగా

### నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి...



**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :** మండలంలోని మంగళవారిపేట గ్రామానికి చెందిన భూక్య దేవేందర్ గత కొన్ని నెలల క్రితం మృతి చెందాడు.మృతిని పెద్ద కుమార్తె భూక్య సేవిక, యూట్యూబ్ లో నీట్ ఎగ్జామ్ కు ప్రిపేర్ అయ్యి మంచి ర్యాంకు తెచ్చుకుంది. కలకత్తాలో సీటు రావడంతో ఆర్థికంగా చదివించలేని స్థితిలో ఆ కుటుంబం ఉందని వెంటనే స్పందించిన శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సంవత్సరానికి రెండు లక్షల చొప్పున అయ్యే ఖర్చులతో నాలుగు సంవత్సరాలకు అయ్యే మొత్తం ఖర్చులను తానే భరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆల్ తెలుసు బెస్ట్ సేవిక భేటీ,నోద్ లోక్ నాయక్,తెలంగాణా యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి తదితరులు ఉన్నారు.

## రేపు పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి**




**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :** నెక్కొండ వ్యవసాయ మార్కెట్ లో ఈనెల 4వ తేదీ (సోమవారం) రోజున సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబడుతుంది.కావున రైతులు తమ పత్తిని సిసిఐకి అమ్మి మద్దతు ధరను పొందగలరు.పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్యక్రమానికి మండల రైతులు హాజరై విజయవంతం చేయగలరని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి తెలిపారు.